జమీన్‌రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు

మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

ESTD. 1930

Regd. No. H NL. 18

సంపుటి: 59 సంచిక 11

18-3-1988

శుక్రవారం

10 పేజీలు రూపాయి

బాబుల్ రెడ్డి గెలుస్తాడా?

గెలిస్తే ముప్పు మోటూరికా, ద్రోణానికా?



ఇకలా అభ్యర్థి బాబుల్‌రెడ్డి రంగ ప్రవేశంతో రాజ్యసభ ఎన్నికలు రసవందాయంలో పడ్డాయి. శాసనసభలో ప్రస్తుతమున్న బలాబలాల ప్రకారం తెలుగుదేశం, కాంగ్రెస్, సిపిఎం అభ్యర్థులు సునాయాసంగా గెలవాలి. కానీ రాజకీయ పరిస్థితులు గలానుభవం ఈ నిస్సందేహాన్ని సంశయాస్పదం చేస్తున్నాయి.

ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీకి నల్లేరుపై నడకే. వారికి కావల్సింది 42 అయితే వున్నది 52 ఓట్లు.

ఈ లెక్కల ప్రకారమే ఓటింగు జరిగితే బాబుల్‌రెడ్డి పోటీలోకి కూడా రాడు. ఆయన కిప్పటికిప్పుడున్నది 35 ఓట్లే. జనతా 8, సిపిఐ 10, బిజెపి 8, మజ్లిస్‌లు నలుగురు ఆయనబలం, స్వతంత్రులు ఏడు

★★ హైదరాబాదు లేఖ ★

శాసన సభలో తెలుగుదేశానికి 196 మంది ఎమ్మెల్యేలున్నారు; సిపిఎం బలం 11; ఒక్కొక్క రాజ్యసభ సభ్యుడి ఎంపికకు 42 ఓట్లు కావాలి. దేశం నిలబెట్టిన నలుగురికీ 168 ఓట్లు సరిపోతాయి. మిగులు 20, తమకున్న 11, స్వతంత్రులైన పిడతల రంగారెడ్డి ఓటు కలుపుకుంటే మార్కిస్టులకు పట్టం గడచిపోతుంది.

గుడిలో నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఆర్. రాజగోపాలరెడ్డిలను తీసివేయాలి. పిడతల రంగారెడ్డి, గోవిందనాయక్ తెలుగుదేశమంటున్నారు. మిగిలింది ఎంసిపిఐ ఓంకార్, గుమ్మడి నరసయ్య, శ్రీ సి. రామచంద్రారెడ్డి వున్నారు కాని, ఆయన కాంగ్రెస్ అభిమాని. ఒకవేళ నల్లపరెడ్డితో సహా దేశానికి మద్దతు పలికేవారిని మినహా

యించి, అందరు స్వతంత్రులు ఆయన్ను సపోర్టు చేస్తారనుకున్నా మొత్తం 80 దాటదు. కాంగ్రెస్ మిగులు ఓట్లు అన్నీ ఇచ్చినా ఇంకా రెండు కొరవ పడుతాయి. అయితే కాంగ్రెస్ సరిగ్గా 42 వుంచుకొని తక్కినవి ఆయనకు కేటాయించే అవకాశం లేదు. క్రాస్ ఓటింగు భయం సహజం కాబట్టి కనీసం నాలుగైదు అదనపు ఓట్లయినా తనకు వుంచుకుంటుంది కాంగ్రెస్.

ఈ పరిస్థితులలో బాబుల్‌రెడ్డి గెల్చే అవకాశం ఎక్కడుంది? కాంగ్రెస్ అభ్యర్థిగా ద్రోణంరాజు సత్యనారాయణకు టిక్కెట్ దొరకడమే బాబుల్‌రెడ్డి ఆశకు కారణం. మునిసిపల్ ఎన్నికలలో బ్రాహ్మణులు కాంగ్రెస్‌నువరించడం, హైకోర్టుకేసు ద్వారా ఎన్టీరామారావును భ్రష్టుపట్టించడం వెంగళరావు శిష్యుడుకావడం వంటి కారణాలతో ఎఐసిసి ద్రోణంరాజు సత్యనారాయణను ఎంపిక చేసింది. సహజంగానే ఇది అధికసంఖ్యాకులైన కాంగ్రెస్ ఎమ్మెల్యేలలో మరీముఖ్యంగా రాయలసీమ వారికి అసంతృప్తి కల్గించింది. పైగా రాయపాటి సాంబశివరావు, విజయభాస్కరరెడ్డిల వది ఆయన అంగ అర్థబలాలను సమీకరించలేదు; క్రాస్ ఓటింగ్ కాంగ్రెస్‌కు వెన్నతో పెట్టిన విద్య. ఈ పరిస్థితులలో కొన్ని కాంగ్రెసు ఓట్లు తనకు అదనంగా పడకపోతాయా అని బాబుల్‌రెడ్డి ఆశ పడుతున్నారు.

దేశం ఎమ్మెల్యేలపైకూడా ఆయన వల విసురుతున్నట్లేవుంది. సి పి ఎం అభ్యర్థి, అధికకాలం తెలుగుదేశం ఓట్లపైనే ఆధారపడినవారు కావడంతో వారిలో కొందరిని చీల్చగలమని ఆయన భావిస్తున్నారు.

తెలుగుదేశం చరిత్రలో క్రాస్ ఓటింగు అన్నది ఇప్పటివరకు లేనప్పటికీ ఇప్పుడు పార్టీ నాయకులకు ఎమ్మెల్యేలపై అంత అదుపులేదన్నది ఆయన విశ్వాసం. ఆ ఎమ్మెల్యేలలో ధైర్యం కల్గించడంకోసమే, ఓటింగుసరళిలో పరిరత రహస్యం పాటించే విధంగా, కేంద్ర పరిశీలకులను రప్పించడానికి బాబుల్‌రెడ్డి సుప్రీంకోర్టును అభ్యర్థించబోతున్నాడు. ఎట్టిపరిస్థితులలో ఎవరు ఎవరికి ఓటుచేసింది తెలియకుండా చేయడం ఆయన లక్ష్యం.

మొత్తంమీద బాబుల్‌రెడ్డి రంగంలో వుండడంతో ఇటు మోటూరి, అటు ద్రోణం

—కొరవ 10 వ పేజీలో

అందుబాటైనచోట అందమైన ఇల్లు -
అతివేగంగా నిర్మిస్తున్నాం, ఆలసించక స్వంతం చేసుకోండి!

అందుబాటైన స్థలం :

నెల్లూరు, దర్గామిట్ట పోస్టాఫీసుకు ఎదురుగా ట్రంకు రోడ్డుకు అనుకుని 40 సౌకర్యవంతమైన ఇళ్ళతో అపార్ట్‌మెంట్ బ్లాక్ నిర్మిస్తున్నాం.

అందమైన ఇళ్ళు :

విశాలమైన ప్రదేశంలో విస్తరించి వుండే ఈ భవన సముదాయంలో 35 ఇళ్ళు డబుల్ బెడ్ రూంలతో, 5 ఇళ్ళు మాత్రం సింగిల్ బెడ్ రూము తో నిర్మిస్తున్నాం.

ఎన్నెన్నో వసతులు :

ప్రతి అపార్ట్‌మెంట్‌కూ అటాచ్డ్ బాత్‌రూములుంటాయి. ఫ్యాన్లు, కొళాయిలు, షవర్, వాటర్ బాయిలర్, వాష్ బేసిన్లు, వాస్తుప్రకారం వాయవ్యమూల నిర్మించే వంటింటికి ఎగ్జాస్ట్ ఫ్యాన్, ప్రతి గదికీ లైట్లు వంటి అదనపు సౌకర్యాలన్నీ అమరుస్తున్నాము.

ఆటస్థలం :

పిల్లల ఆటపాటలకు, పాఠ్యాలకుగాను
విశాలమైన ఖాళీ స్థలం
ఇళ్ళమధ్య వదలిపెట్టబడుతుంది.
లిఫ్ట్ సౌకర్యం వుంటుందని
వేరే చెప్పనవసరం లేదు.

ఎవరూ ఇవ్వని సౌకర్యాలు :

ఇళ్లలోని చెత్త, చెదారం పారవేయడానికి ఆధునిక యంత్రాల అమరిక చేస్తున్నాం. అగ్నిప్రమాద నివారణ పరికరాలు ఏర్పాటౌతాయి. అన్ని ఇళ్ళకు కలిపి కామన్ టీ. వి. యాంటెన్నా నెలకొల్పుతున్నాము.

పనివాళ్ళకు ప్రత్యేకం :

పనివాళ్ళకు ప్రత్యేక బాత్‌రూములు ఏర్పాటు వుంటుంది. కారు, స్కూటర్ పార్కింగ్‌లకు విరివిగా స్థలం వదులుతున్నాము.

అదృష్ట పరీక్ష : రూ. 84,000

అన్ని వసతులతో కూడిన ఇళ్ళు స్వంతం చేసుకోవడంలో మీ అదృష్టానికి ఒక చిన్న పరీక్ష. అన్ని అపార్ట్‌మెంటులు బుక్ అయిన తర్వాత, లాటరీ వుంటుంది. అందులో గెల్చినవారికి డబుల్ బెడ్‌రూమ్ అయితే రు 80,000 లు; సింగిల్ బెడ్ రూమ్ ఇంటికి రు 4,000 లు తగ్గింపు వుంటుంది.

ప్లాన్లు సిద్ధం :

ఇళ్ళన్నింటికీ సంబంధించిన ప్లాన్లు సిద్ధంగావున్నాయి. మీరు వచ్చి పరిశీలించి, అడ్వాన్సు చెల్లించి కోరిన ఇళ్ళు రిజర్వు చేసుకోవచ్చు.

ఆఫీసు వేళలు :

ఆదివారంతో సహా అన్నిరోజులూ
ఉదయం 9 నుండి 12.00
మధ్యాహ్నం 3 నుండి 7 గంటల వరకు
పనిచేస్తుంది.

For Further Details & Booking Contact :

C & B. BUILDERS

Opp. Dargamitta Post Office Nellore-524 003 Phone : 5734

ఒకనాటి జిల్లానాయకులు నేడు గ్రామసర్పంచ్‌లైనారు!

పంచాయతీ ఎన్నికలు - ఒక స్థూల సమీక్ష

పంచాయతీ ఎన్నికలు ముగిసాయి. ఎవరి పిల్లి ఏమిటో అనేది ఇంకా ఖచ్చితంగా చెప్పలేము. దినపత్రికలు గెల్చిన అభ్యర్థుల పార్టీపేర్లు పెడుతున్నా యనుకోండి; మంచం ఉపాధ్యాయుల ఎన్నిక నాయి అప్పు చేసి స్వచ్ఛందం విమలో రేపి ఖర్చంతా తొందరపెట్టగా వూరు వదుల్చుకోవడానికి చెప్పవచ్చు; తన్నా లంగా మండల అధ్యక్షపదవులు కోల్పో యినవారికి కాస్తా ఊరట కలగ వచ్చు. ఏదేమైనా ఈ ఎన్నికలు ఒక విషయాన్ని స్పష్టంగా చాటాయి. అదేమిటంటే, ఇంతవరకూ ఎన్నికలలో పోటీ చేసిన ప్రతి ఒక్కరూ ఏదో ఒక పార్టీ పేరు చెప్పుకోవలసిన అవసరం ఏర్పడింది. ఇది ఒక మంచి పరిణామం.

జమీన్‌రైతు

రాజ్యాంగ సవరణ- ప్రతిపక్షాల వైఖరి

ప్రతిపక్షాల వారి నిరసనల మధ్య [illegible] బలంతో యాభై తొమ్మిదవ రాజ్యాంగ సవరణ బిల్లు రాజ్యసభ ఆమోదం పొందింది. పంజాబులో సంవత్సరం తర్వాత కూడా మరో మూడేళ్ళపాటు రాష్ట్రపతిపాలన కొనసాగించడం, ఆ రాష్ట్రంలోని హత్యాకాండను అరికట్టడానికి అవసరమైన చర్యలు తీసుకొనడానికి అధికారాలు పొందడం ఈ సవరణ బిల్లు ఉద్దేశ్యం. హోంమంత్రి బూటాసింగ్ ఈ విషయాన్ని పదేపదే నొక్కి చెప్పారు. అయినా ప్రతిపక్ష సభ్యులకు ఆయన హామీ ఆమోదయోగ్యం కాలేదు.

ఆ సవరణల్లో ఒకదానివల్ల అంతరంగిక కల్లోల పరిస్థితుల్లో దేశమంతటాగాని, లేక ఏదో ఒకభాగంలోగాని అత్యవసర పరిస్థితిని ప్రకటించడానికి ప్రభుత్వానికి అధికారం వస్తుంది. 1975 ఎమర్జెన్సీ పరిస్థితుల్లో నలిగిపోయిన విషాదానుభవం రాజ్యాంగ సవరణను ప్రతిఘటించడంలో ప్రతిపక్షీయులు అంత మొండి. మొదటిదైతే ఇది సమంజసమని కూడా అనిపిస్తుంది. 1975 ఎమర్జెన్సీ మొదటి ఆరుమాసాలు అద్భుతమైన సత్ఫలితాల నిచ్చింది; తర్వాత అది అధికార్ల చేతిలో ఆయుధమై అవినీతికి అక్రమాలకు దోహదకారిగా ప్రజాకంటకంగా తయారైంది. రాజకీయ కక్షల సాధింపుకు, వ్యక్తిగత వైరాలు ప్రతీకారాలకు అది దుర్వినియోగమైంది. అందువల్ల తిరుగా దేశంలో అత్యయిక పరిస్థితి ప్రవేశపెట్టుటకు ప్రభుత్వం రాజ్యాంగబద్ధమైన అధికారాన్ని స్వీకరిస్తున్నదంటే అందరి గుండెల్లో రైళ్ళు పరుగెత్తడం సహజం!

పంజాబు మారణకాండను ఏవిధంగానైనా అణచి [illegible]లాది అమాయక ప్రాణాలను కాపాడడం, ఖలిస్థాన్ పిచ్చికలలను పటాపంచలు చేసి దేశ సమగ్రతను, సమైక్యతను కాపాడడం ప్రభుత్వ కనీసధర్మం. ఇప్పటికే ఎన్నోవేల ప్రాణాలు బలిఅయ్యాయి; ఆ రాష్ట్రంలో భయరహితంగా బ్రతకడం ప్రజలకు కష్టమైపోయింది; సామాన్య పౌరజీవనం స్తంభించిపోయింది; రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైపోయింది; దేశ సమైక్యతకు, ప్రభుత్వ సమర్థతకు తీవ్రవాదులు ఒక సవాలుగా పరిణమించారు. ప్రభుత్వం ఇంతవరకు ఓర్పునే కాదు, ఎంతో సంయమనాన్ని, సౌహార్దాన్ని, సామరస్యవైఖరిని ప్రదర్శించింది. కాంగ్రెస్‌వాదులు సైతం కోరిన ఐదుగురు మతాచార్యులను తదితర ఖైదీలను వదలిపెట్టింది. అయినా వారు విడుదలై రాకముందే ఖలిస్థాన్ నినాదంతో ప్రభుత్వంమీద కత్తులు దూసినట్లు వ్యవహరించారు. ఇటువంటి ప్రమాదకర సమయంలో ప్రభుత్వం చేతులు ముడుచుకొని కూర్చుంటే చేతగానిదనే అపనిందకు గురౌవుతుంది. పంజాబు సమస్యకు గుండుకు గుండు పరిష్కారమార్గం కాకపోవచ్చు. కాని పూలచెండులతో సమాధానం చెప్పడం ప్రభుత్వ బలహీనతగా పరిగణింపబడినపుడు మార్గాంతరం ఏమిటి? సైనిక పాలనతో, హింసాకాండతో సమస్యను పరిష్కరించమనడం మా ఉద్దేశ్యం కాదు; కాని బెదిరింపులకు లొంగి దేశద్రోహాన్ని ప్రోత్సహించమనికూడా సిఫారసు చేయలేము. ఇటు సామరస్య సంప్రదింపులు, అటు ఉగ్రవాదులనుండి ప్రజలకు రక్షణ కల్గించేవిధంగా ఉండాలి ప్రభుత్వ విధానం; దానికి ఈ రాజ్యాంగ సవరణ ఉపయోగకారి కావాలి!

దేశంలో మరొకసారి ఎమర్జెన్సీ ప్రవేశపెట్టడాన్ని ఎవ్వరూ కోరరు, సమర్థించరు. కాని దానికి దారితీసే పరిస్థితులను కల్గించకుండడంకూడా అవసరం. ప్రభుత్వాన్ని నిందించడం కాదు, ప్రతిపక్షాలుకూడా తమ బాధ్యతలు గుర్తించాలి. ప్రజాస్వామ్యయుతంగా సాధ్యంకానిపనిని అరాచకం సృష్టించడంద్వారా సాధించాలని ప్రతిపక్షాలు సమాయత్తమైతే, వాటిని ఎదుర్కొనడానికి ప్రభుత్వ [illegible] దళాలకు సిద్ధంకాక తప్పదు. 15 తేదీ ప్రతిపక్షాలు [illegible] భారత్ బంద్ పంటిది ఎందుకని ప్రశ్నించదానికి - ప్రజలనా? దేశాన్నా? లోక్‌సభలో మూడింట రెండువంతుల బలంకలిగిన ప్రధాని రాజీవ్ గాంధీ ఎందుకు వైదొలగాలి? కోర్టుకూడా అవినీతిపరుడుగా పేర్కొన్న ముఖ్యమంత్రి రామారావు తెలుగుదేశం, నిన్న మొన్నటివరకు రాజీవ్ కొలువుచేసిన వి. పి. సింగ్ జనమోర్చా వంటి పార్టీలుకూడా ఈ బంద్ భాగస్వాములంటే దీని ఉద్దేశ్యమేమిటో విదితమవుతుంది. ప్రతిపక్షాలు క్రమంగా 1975 ముందునాటి పరిస్థితులను సృష్టిస్తున్నాయి. ఆ పరిస్థితులు మరొక ఎమర్జెన్సీని అనివార్యం చేస్తే, తప్పు వారిదే అవుతుంది. ప్రతిపక్షాలు ప్రజాస్వామ్య పద్ధతులలో, శాంతియుత మార్గంలో బాధ్యతగా వ్యవహరించగలిగితే ప్రజలు హర్షిస్తారు!

జమీన్‌రైతు

15-3-1938

నెల్లూరు ముచ్చట్లు

(విమర్శకుడు)

పెళ్లిట మేలా

వెంకటగిరి యువ [illegible] కోర్టు [illegible] మార్చి 20 తేదీనాడు [illegible] పెళ్లిటి వెంకట సుబ్బారెడ్డిగారు [illegible] జాతీయవాదు లనే కాంగ్రెసు జెండాను ప్రతిష్టించబోతున్నారు. దేవరాజపల్లెవారు [illegible] చూతురుగాని. ఓ కాలమా చూస్తుండగానే ఎంత మారిపోయినావమ్మా!

కాంగ్రెసు ప్రెసిడెంటు

జిల్లా కాంగ్రెసు ప్రెసిడెంటు [illegible] ఏప్రెలు 8 తేదీ [illegible] వివాహ మహోత్సవ లగ్నం నిర్ణయించారట పెద్దలు. [illegible] సంపన్నా? యోగ్యులారా, [illegible] ఆశీర్వదించుడు.

[illegible] తమ [illegible] తప్పులేదు.

చప్పట్లు

గతనెల 28 తేది గవర్నరుగారి విజిట్ సందర్భంలో రహిమత్ కంపెనీ ముందు కొన్ని చప్పట్లు (h u[illegible]s) తయారైనవి. అవి వారిపని అయిపోయిన తర్వాత విశాలమైన సినిమా వారికి అమ్మినట్లుంది. వారు సినీయంలో రసపట్టుల ఘట్టాల్లో ప్రేక్షకుల సంతోషసూచకంగా చప్పట్లు(కరతాళ ధ్వనులు) కొట్టిస్తున్నారు. మిస్టర్ కృష్ణమూర్తి [illegible] లేకుండా [illegible] రసభంగంగావుంది.

రంగు పెట్టెల ఓటింగు

రాబొయ్యే స్థానిక సంస్థల ఎన్నికలలో రంగుపెట్టెల పద్ధతి ప్రవేశపెట్టి [illegible]

50 ఏళ్ల క్రితం ఈ వారం

దాల్మియాలా అపీలు

నెల్లూరు జిల్లా [illegible] దాల్మియా [illegible]

గృహలక్ష్మి ఫిలిం

గృహలక్ష్మి ఫిలింలోని [illegible] దృశ్యములు [illegible] దినియు ఫిలిం ప్రారంభోత్సవం [illegible] మంత్రిగారు [illegible]

నెల్లూరులో ధాన్యం ధరలు

మొలగొలుకులు వడ్లు:

పాతవి మొదటి రకం	రూ. అ. పై.
93 సేర్లు గల పుట్టి	6—0—6
క్రొత్తవి మొదటి రకం	5—3—6
మొలగొలుకులు బియ్యం	
105 సేర్లుగల పుట్టి	14—11—0
జొన్నలు 1120 సేర్లు	62 — 0—0
రాగులు 1120 సేర్లు	55— 0—0

పోలీసు సురక్షణలో నెల్లూరు బంద్!

15 తేది నెల్లూరులో జరిగిన బంద్ స్వచ్ఛందంగాగాక బలవంతంగా జరిగింది. దుకాణాలు తెరవాలనుకున్న వారికికూడా పోలీసులు సహకరించలేదు. వాహనాలు తిరగడానికికూడా ఏమాత్రం రక్షణ కల్పించక పోవడంవల్ల అత్యవసరంగా ఆస్పత్రులకు వెళ్లవలసిన రోగులు కూడా వెళ్లడానికి వీలులేక, వైద్యసహాయం అందక గిలగిలలాడిపోయారు. ఈవిధంగా ప్రజలను బలవంతపు బంద్‌కు గురిచెయ్యడం చాలా అన్యాయం, అక్రమం.

నెల్లూరు -పి. శివరావు

కూలినాలి జనాల కడుపుకొట్టిన బంద్

15 తేది వ్యర్థంగా జరిగిన భారత్‌బంద్ ఎందరు నిరుపేదలు, కూలినాలి ప్రజల

జనవాణి

కడుపుకొట్టిందో? రాజకీయ కారణాలతో పేదవారిని నష్టపరచడం న్యాయం కాదు,

నెల్లూరు -సత్తి [illegible]

సుబ్బరామిరెడ్డికి అభినందనలు

ప్రముఖ పారిశ్రామికవేత్త, ఫిలిం ప్రొడ్యూసర్ [illegible] సుబ్బరామిరెడ్డిగారు [illegible] ప్రముఖ వ్యక్తిగా ఎన్నికైనందుకు వారికి మా అభినందనలు. [illegible] పెద్దదైన సుబ్బరామిరెడ్డి తన స్వంత జిల్లాలో విద్యా, వైద్య రంగాలలో మరిన్ని అధునాతన సౌకర్యాలకోసం కృషి చెయ్యగలరని ఆశిస్తున్నాము.

నెల్లూరు -[illegible]

దూరదర్శన్ మాకు దూరమేనా?

కావలికి అటువైపు ఒంగోలులో, ఇటువైపు నెల్లూరులో టి. వి. రిలే కేంద్రాలున్నాయి. కాని మా కావలిమాత్రం అదృష్టానికి నోచుకోలేదు. విద్యా, వాణిజ్య రంగాలలో ఎంతో అభివృద్ధి చెందుతున్నా, దూరదర్శన్ కార్యక్రమాలను స్పష్టంగా చూసే అవకాశం మాకు కలగడంలేదు. వందలు, వేలు ఖర్చుచేసి ఇండ్లమీద పెద్ద పెద్ద ఆకాశమెత్తున యాంటెనాలు పెట్టుకుంటున్నాము. మాకుకూడా రిలే కేంద్రం ప్రసాదించవలసినది.

కావలి -అన్నవరపు రామచంద్రరావు

ప్రత్తిపంట రక్షణ

కావలి [illegible] మండల ప్రాంతంలో ప్రత్తి పంట [illegible] ఎకరాలలో క్రిమిసంహారక [illegible] రకాలు వేస్తున్నారు. కాని సరైన సస్యరక్షణ పద్ధతులు తెలియక రైతులకు ఇబ్బందిగావుంది. పైరును పోషించే విధానం ఏదశలో ఏ మందులు చల్లవలసినది వ్యవసాయ విస్తరణాధికారులు పత్రికలద్వారా తెలియజేయాలి.

-కోవూరు వెంకట ప్రభాకర రెడ్డి

బొడ్డువారిపాళెం

• శ్రద్ధాంజలి •



మా అభివృద్ధికి కారకులు, మా మేలుకోరిన పుణ్యమూర్తి మాకు మార్గదర్శి

బద్రి మల్లికార్జునయ్యగారు

పరమపదించి 17-3-88 తేదికి 3 సం॥ నిండినవి

తృతీయ వర్ధంతి సందర్భములో వారికి అశ్రుపూరిత నయనాలతో శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

మీ కుమారుడు బద్రి రాధాకృష్ణమూర్తి

[illegible]

శ్రీ మల్లికార్జున ఇంజనీరింగ్ కంపెనీ

[illegible] నెల్లూరు.

చాకబారు డిపోలైపోయాయి!

ఇంకా చాకిపోని బట్టల్ని అర్ధాకృతిగా ఉతుకుతారు. ఇస్త్రీయూ సరిగ్గా చేయరు. ఇస్త్రీపెట్టె ఆన్ చేసిన తరువాత ఎంత సేపటికి వేడెక్కుతుందో తెలియదు. ఇలా ఎన్నో ఫిర్యాదులు వస్తున్నాయి. చివరకు రెండు రూపాయలు ఇస్త్రీకిస్తే ఒక్కటి కూడా సరిగ్గా ఉండదు. ఇదీ ఈ మధ్య నెల్లూరులో ఇస్త్రీ బట్టల పరిస్థితి. ఇలాంటి ఫిర్యాదులన్నిటికీ ఒకే ఒక పరిష్కారం ఉంది. అదే ఆధునిక పద్ధతిలో ఏర్పాటు చేసిన మన 'చాకలి డిపో'. ఇక్కడ ఇస్త్రీ బట్టలు ఎంత బాగుంటాయో మీరే చూడండి. ఇస్త్రీ చార్జీలు కూడా చాలా తక్కువ. ఇస్త్రీ బట్టలు ఇవ్వడానికి, తీసుకోవడానికి ఇంటి దగ్గరకే వ్యాన్ వస్తుంది. ఫోన్ చేస్తే చాలు.

చాకలి డిపో

ఆధునిక పద్ధతిలో ఏర్పాటు చేసిన మొట్టమొదటి ఇస్త్రీ బట్టల కేంద్రం

ఫోన్ నెం. 3666

ట్రంక్ రోడ్, నెల్లూరు.



'సొసైటీ ఆఫ్ సైన్స్ ఫర్ ది పీపుల్' నిర్వహించిన జాతీయ వైజ్ఞానిక దినంలో ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ వి. వి. గార్, సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ ఎ. జగదీష్, శ్రీమతి గార్.

కావలి వార్తలు

తుమ్మల పెంట విజ్ఞానదినం

తుమ్మలపెంట బాలుర ఉన్నత పాఠశాలలో ఇటీవల ఆదర్శ సి. పి. రావు అధ్యక్షతన జాతీయవిజ్ఞాన దినోత్సవం జరిగింది. సైదరాబాద్ ఎన్. జి. ఆర్. ఐ. వైజ్ఞానిక ప్రొఫెసర్ విశ్వేశ్వర్ ప్రారంభోపన్యాసం చేశారు. చిన్నారియ కార్యదర్శి డి. ఆర్. రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఛైర్మన్లు శ్రీ వై. వీరభద్రయ్య, శ్రీ జి. లక్ష్మీనారాయణ, శ్రీ పి. బాలకోటయ్య ప్రసంగించారు. ఉపన్యాస పోటీలో విజేతలకు బహుమతులు అందించారు. ఉత్తమ విద్యార్థులకు ప్రశంసాపత్రాలు ఇచ్చారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నాటిక అందరినీ ఆకట్టుకుంది. ఈ సంగతి ఎవరూ గుర్తించలేదా? పట్టించుకోలేదా?

—కావలి 9 వ పేజీలో

దానమిచ్చిన ఇల్లుపాడుబెట్టారు

పల్లెటూళ్ళలో ఒకప్పుడు ఎక్కడ చూసినా పెద్దతాటిచెట్లు కల్లగుమ్మ దాసుర్యోవారు కడువైన వారు లోటుల్లో 50 వేలరూపాయల ఆస్తిని రామమ్మ అనాథపిల్లలకోసం ఇచ్చివేసి ఎందరికో ఆదర్శమయిపోయారు. ఆస్తి మొత్తం రెక్కాడుపాలెం శ్రీ ఎ. సి. రావు. గ్రామంలో ఎస్సీలకు ఇళ్ళకోసం 100 అంకణాల స్థలం, ఒక బస్సు నిధి ఇంగ్ విరాళాలిచ్చారట. దాన్ని విడిచిపెట్టి ఇచ్చిన దాతలకు కూడా ఎదురవుతోంది. 1978 లో జరిగిన రిజిస్ట్రేషన్ ఇది. ఎనభైసంవత్సరాలు దాటిన దానగుణం పట్టించుకున్నవారులేరు. దీన్ని ఎందవానలకు వదిలేసి వేరేచోట వేరేవిధంగా ఎట్టారట. ఈలోగా గ్రామస్థులే కొందరు కొంతస్థల మాక్రమించేశారట. ఫలితం చూసుకోకుండా దానం చేస్తే ఇదేమి ధర్మ అంటాడు శ్రీరావు. స్కూలు కాస్తా పోతే పీ కైవ్రిటీలో, కమ్యూనిటీహాలులో వాడుకోవచ్చుకదా! పరిసరాల్లో నుంచి దాన్ని అల్లవాడు పెట్టారంటే సమితి అధికార్ల నిర్లక్ష్యం వీటిఅనాలి! ఉన్నతాధికార్ల దృష్టిసారించి ఈ పరిస్థితిని చక్కదిద్దాలి.

—కావలి 9 వ పేజీలో

జిల్లా వార్తలు

ఆత్మకూరు అగ్ని

ఆత్మకూరు ప్రభుత్వ కళాశాల లక్ష్మీనరసింహారావు పల్లెలో కొండయ్య అనే ఎఫ్. ఐ. సి. నిర్మాణానికొచ్చిన ధాన్యాన్ని వీటి బయటపేశ వర్షానికి తడిసిపోకుండా ఉండేందుకు ఆధునిక పద్ధతిలో ధాన్యాన్ని తిరిగి దారికి ఇన్సులేషన్ తెచ్చి ఉంచారు. ఇంతలో పక్కనే ఉన్న ఇంట్లోనుంచి పెట్రోలు వంట ఉపయోగ ప్రకృతిపన్ను దీపానికి రగిలి మంటలుగేగి ఒక్కసారి మంటలు రేగాయట. వైరింజన్ వచ్చి ఆర్పింది. కొంతమేర కాలకాలింది. ఇంకెప్పటికీ ప్రమాదంలేదు.


గుంపర్ల పాడు సంతాపం

గ్రామాభివృద్ధినికాంక్షించి, కృషిచేసే తమతోటి యువకుడు మాలపాటి శ్రీనివాసులు నాయుడు మృతికి, వైస్కూలు విద్యార్థులు, టీచర్లు మౌనంగా నివాళులర్పించారు.

—కావలి 9 వ పేజీలో

శిథిలమౌతున్న శంకరమఠం

ఏదెలారం చూడాలి వుంది; మహా చరిత్ర 40 వేల మూలధనం వుంది; అయినా పూజాపునస్కారంలేక ఆ ఆవరణ పోతోన్నారు. కావలి శంకరమఠంలోని జగద్గురు వు. ఈ విగ్రహ ప్రతిష్టాపన జరిగి అర్ధశతాబ్దమైంది. శంకరుల సాహిత్యానికి సంబంధించిన ఒక గ్రంథాలయం కూడా వుంది. నిత్య నైవేద్య దీపారాధనలు, వేద పారాయణాలు, అనుష్ఠానాలు, అరాధనలుశాశ్వత నిధులుగా ఏర్పాటు చేసిన పరిస్థితులు ప్రస్తుతం ఏమీ కనిపించడం లేదు. అమలులో ఉన్న ఆస్తులన్నీ ఆక్రమణలో ఉన్నాయి. ఆక్రమణదారులు కొందరు ఇళ్ళు కట్టుకొని ఉంటున్నారు. ఆక్రమణలో ఉన్న ఆస్తులు ఖాళీ చేయించి, వాటిని ఆలయ ఆధీనంలోకి తీసుకొని, ఆలయ ఆదాయాన్ని పెంచాలని భక్తులు కోరుతున్నారు.



పోగుపడేస్తారు; ధన్నిసంగమాలయంలో ఉన్న వాలు ఎంతసేపటికీ జరుగుతున్నాయో అర్థంకాదు. మెన్నామధ్య ధన్యవాదాలకు నాలుగైదు బరి, పింఛాయల ధ్వన్యులు, హరికథలు పెట్టి అయిందనిపించారు. కొంతకాలంగా పూజారికూడా కరువైనారు, వాలుబత్తీయలు పట్టడంకోరు, జగద్గురు వుంటే వంగనాలు పెరుగుతున్న కావలి యుల మనస మీమించవుదుము!

☆

లేటెస్ట్ సూటింగ్స్, షర్టింగ్స్ మరియు బిట్స్

అతి తక్కువ ధరలకు అమ్ముటకు నిర్ణయించినాము

మా షోపురు ఏచ్చేయండి! ధరలను మీరే పరిశీలించండి!

విమల్ జెంట్స్

(GENTS WEAR SHOP)

బొకాలు ఎదురుగా, గాంధూరివీధి-నెల్లూరు.

ప్రభుత్వోద్యోగులకు శుభవార్త

వాయిదాల పద్ధతిలో లభించును.

Tru-Life Vision



only with

OPTONICA

COLOUR TELEVISION

AUTHORISED DEALERS

REDDY & REDDY

TRUNK ROAD, NELLORE. Phones: Off. 3666

గూడూరు వార్తలు

జీతాలులేవు-పెన్షన్లూలేవు!

గూడూరు డివిజన్ మంగళాలోని స్కూళ్ళ ఇన్స్ పెక్టర్లు పస్తరదారిరాడు ఇదు జీతాలివ్వడంలేదట. మీరు నేల నుంచి వారు నానాకాష్టాలు పడుతున్నారు.

అంపని గూడూరు పెన్షన్లు

గూడూరు డివిజన్ గ్రామాలకు చెందిన పెన్షనర్లందరు తమకు, ఆరు నెలలు ఇవ్వడంలేదట. పెద్దలందరిని తీసి వారిని ఏదైనా ఆధారాలు పట్టుకు రోవడం లేదని పింఛనుదారులు విన్నవించుకున్నారు.

తిపనూరు హత్య

నెల్లూరుజిల్లాలోని తిపనూరు గ్రామంలో నిన్నటి రాత్రి అదుఁయిట నిద్రపోతుండిన కాకుటూరు రామసుబ్బయ్య (40) అనే రైతును, అదే గ్రామానికిచెందిన గుంట పూరి సుబ్బయ్య కత్తితో పరికిరాంచాడు. మృతుడి భార్యకు మాంగల్యానికి సంబంధించిన ఆస్తి తగాదాలే ఈ దారుణానికి కారణమంటారు. —కావలి 9 వ పేజీలో

రాజవోలు కల్వర్టు గుంటల్లో బస్సులు బోల్తాపడ్తున్నాయి!

ఆర్మకూరు వింజమూరు రోడ్డులో రాజవోలు దగ్గర ఒక కల్వర్టు మూడోగుంట గుంటలుపడి, పాడుపడిపోయి వుండట. రాడ్లు, గిడ్డ అసలు కల్వర్టేపేగా పోలేక చుట్టులిరిగి వెళ్తున్నాయి. దారులు రైర్మంచి ఏ రిగితే, మోకాటిలోతు గుంటల్లో ట్రక్కులు ఇరుక్కుని బోల్తాపడుతున్నాయి. బస్సుల్లోవెళ్ళే ప్రయాణికులకు అదొదనిద దాకా ప్రాణాలు అరచేతిలో వుంటాయి. ఈ మధ్యనే ఒక బస్సు బోల్తాపడింది. దాన్ని ఎడుగురున్నా ఆర్ ఆండ్ బి అధికార్లలో మాత్రం చలనం రావడంలేదట. కల్వర్టు స్థానంలో ఫ్రిడ్డి కట్టాలని ప్రతిపాదన వుందంట కాని, తర్వాత మనుకున్నట్లట. అధికార్లకు ఏమిచ్చేస్తే మాపై పడుఱ కల్గుతుందో అర్థం కావడం లేదం

—కావలి 9 వ పేజీలో

VIMAL ELECTRONICS

We Undertake Repairs & Servicing of all Electrical & Electronic home appliances, such as Mixies, Wet Grinders, Aircoolers, Air Conditioners, Washing Machines, Irons, Hearing Aids, Tape Recorders, V.C.P., V.C.R. etc.

We give guarantee for our servicing and repairs

M/s. VIMAL ELECTRONICS

"Shabnam Upstairs"

14/249, Kapu Street, Nellore-1.

పెళ్ళిళ్ళ సీజ్ సందర్భముగా

సూటింగులు, షర్టింగులు, సఫారీస్, సూట్స్

లేటెస్ట్ డిజైన్లకు

Raymond's

ఆధారైడ్ షోరూం

వినూత్న శ్రీ వాసు

కావలి

నెల్లూరు నుడిచేటుల్లు శాశ్వత విలేకరులు

కేంద్రమంత్రి శివశంకర్

కేంద్ర ప్రభుత్వ కామర్స్ మంత్రి శ్రీ శివశంకర్ ఈ నెల 20 తేదీ మధ్యాహ్నం 2 గంటలకు నెల్లూరు వస్తున్నారు. ఆయన ప్రభుత్వ అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడతారు. ఆ తర్వాత 3 గంటలకు ఆయన ఆత్మకూరు బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఈ సభకు ఆత్మకూరు శాసనసభ్యులు శ్రీ కాకాని వెంకటరత్నం అధ్యక్షత వహిస్తారు. ఆ తర్వాత ఆయన కావలి వెళ్తారు. అక్కడ రాత్రి బస చేస్తారు. మరుసటి రోజు ఉదయం 10 గంటలకు కావలి పట్టణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఆ తర్వాత ఆయన నెల్లూరు వస్తారు. ఆయన ఈ పర్యటనలో ఎక్కడా రాత్రి బస చేయరు. ఆయన ఈ పర్యటనలో ఎక్కడా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయలేదు.

కాంగ్రెస్ అభ్యర్థి ఖరారు

ఆత్మకూరు శాసనసభ్యులు శ్రీ కాకాని వెంకటరత్నం మరణించిన విషయం తెలిసిందే. ఆయన మరణించిన తర్వాత ఆత్మకూరు శాసనసభ నియోజకవర్గానికి ఉపఎన్నిక అనివార్యమైంది. ఈ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ కాకాని గోవర్ధన్‌రెడ్డి పోటీ చేస్తారని ఇప్పటికే ప్రకటన వెలువడింది. ఆయన ఈ రోజు ఉదయం 11 గంటలకు ఆత్మకూరు బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఆ తర్వాత ఆయన ఆత్మకూరు వెళ్ళి నామినేషన్ దాఖలు చేస్తారు. ఆయన నామినేషన్ దాఖలు చేసే సమయంలో ఆయన వెంట ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, ఉపముఖ్యమంత్రి శ్రీ రామయ్య, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు వెళ్తారు. ఆయన నామినేషన్ దాఖలు చేసిన తర్వాత ఆత్మకూరులో ఒక భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తారు. ఆ సభలో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, ఉపముఖ్యమంత్రి శ్రీ రామయ్య, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రసంగిస్తారు. ఆ సభ తర్వాత ఆత్మకూరు నుంచి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, ఉపముఖ్యమంత్రి శ్రీ రామయ్య, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు నెల్లూరు వస్తారు. ఆ రాత్రి వారంతా నెల్లూరులో బస చేస్తారు. మరుసటి రోజు ఉదయం 10 గంటలకు నెల్లూరు నుంచి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, ఉపముఖ్యమంత్రి శ్రీ రామయ్య, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రత్యేక విమానంలో హైదరాబాదు వెళ్తారు. ఆత్మకూరు ఉపఎన్నిక ఫలితాలు ఈ నెల 19 తేదీ సాయంత్రానికి వెలువడతాయి.

ఉపాధ్యక్ష ఎన్నికలు

మండల ఉపాధ్యక్ష ఎన్నికలు ఏ ప్రాంతంలో ఏ తేదీ జరుగుతాయి. ఆయా తేదీలలో ఉదయం 9 గంటలకు ఆయా మండల పరిషత్ కార్యాలయాల్లో ఎన్నికలు జరుగుతాయి. మొదటి రెండు గంటలు నామినేషన్ల స్వీకరణ. ఆ తర్వాత ఎన్నిక జరుగుతుంది. ఒకవేళ ఎన్నికలు అవసరమైతే ఆ ఎన్నికలు కూడా అదే రోజు జరుగుతాయి. ఎన్నికలు అవసరమైతే ఆ ఎన్నికలలో ఓటింగ్ మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతుంది. సాయంత్రం 4 గంటలకు ముగుస్తుంది. ఓటింగ్ ముగిసిన వెంటనే ఓట్లు లెక్కిస్తారు. ఫలితాలు ప్రకటిస్తారు. ఎన్నికలు అవసరమైన మండలాలు ఏవీ అనేది ఈ రోజు సాయంత్రానికి తెలుస్తుంది.

ఉపాధ్యక్ష ఎన్నికలు

మండల ఉపాధ్యక్ష ఎన్నికలు ఏ ప్రాంతంలో ఏ తేదీ జరుగుతాయి. ఆయా తేదీలలో ఉదయం 9 గంటలకు ఆయా మండల పరిషత్ కార్యాలయాల్లో ఎన్నికలు జరుగుతాయి. మొదటి రెండు గంటలు నామినేషన్ల స్వీకరణ. ఆ తర్వాత ఎన్నిక జరుగుతుంది. ఒకవేళ

నెల్లూరు ముచ్చట్లు

([illegible])

[illegible] పెట్టకుంటే [illegible]

కాంగ్రెస్ పరిశీలకులు!

[illegible] జిల్లా కాంగ్రెస్ [illegible] జిల్లాలో కాంగ్రెస్ [illegible] కాంగ్రెస్ కార్యక్రమాలు [illegible] సమావేశాలు [illegible] కాంగ్రెస్ కార్యక్రమాలు [illegible] పర్యవేక్షించడానికి [illegible] ఒక పరిశీలక సంఘాన్ని నియమించారు [illegible] రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు. జిల్లా కాంగ్రెస్ [illegible] కార్యక్రమాలు [illegible] పరిశీలకులు [illegible]

[illegible] నియమించబడిన సభ్యులు. మాజీ మంత్రి [illegible] నాగేశ్వరరావు, [illegible], ఎ. ధర్మారావు, [illegible] ఎం. ఎల్. ఎ.

ఇదేవిధంగా అన్ని జిల్లాలకు నియమించ బడినారు. కాంగ్రెస్ వాదులలోని విభేదాగ్ని సమస్యను పరిష్కరించడానికి వెంగళరావుగారు ఈ సంఘాలను నియమించి నట్లుంటేగాని, లేకుంటే పిలిచి ప్రత్యేకంగా చేసేదేమిటి చెప్పండి! తాను అధ్యక్షుడైన వెంటనే వెంగళరావుగారు రెండు జిల్లాలకు కలిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ అని పేరుపెట్టి ఒకరిని నియమించారు. నెల్లూరు. ప్రకాశం జిల్లాలకు కలిసి శ్రీ [illegible] రెడ్డిగారిని నియమించారు. పాత అనుచరుడ్ని మరచిపోకుండా ఏదో పదవితో అలంకరించడానికేది తప్పితే, ఆయన కావలి పొలిమేర దాటాడా. నాయకులొచ్చినప్పుడు పాలడ వేసుకోవడానికి రావడం తప్ప?

ఇటువంటి దండగమారి కమిటీల నియామకం కాదు కావలసింది; పనిచేసే జిల్లా కాంగ్రెస్ సంఘాలు కావాలి. ఆ విషయంలో మాగనోడు వహించి ఇంకేదేదో నిరుపయోగమైన పనులు చేయడం ఎందుకు?

* * *

ఒక శుభవార్త: 15 తేది భారత్ బంద్ అయితే, జిల్లాకాంగ్రెస్ కమిటీ 14 తేది సాయంత్రం అత్యవసర సమావేశం ఏర్పాటు చేయబడింది.

"...కార్మికా రహితమైన ప్రతిపక్షాల కుతంత్రాలకు ప్రజలు బలికాకుండా, మనం మన నిర్మాణాత్మకమైన కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయవలసివున్నది. మన కార్యక్రమం ఏర్పాటుకు 14-3-1988 తేది సోమవారం సాయంత్రం గం. 4-00 లకు ఇందిరా కాంగ్రెస్ భవన్‌లో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయబడినది. మీరు తప్పక పై సమావేశమునకు విచ్చేయ గోరుచున్నాము."

—ఇది ఆ లాభీదు పాఠం. 14 తేది సాయంత్రం ఆలోచించి, రాత్రికిరాత్రి ఏమి చర్యలు తీసుకోదలచారో వారికే తెలియాలి. ఇది సర్కారువారి మొక్కుబడి మీటింగు వలె వుందిగాని, బంద్‌ను ఎదుర్కొనుటకు చిత్తశుద్ధితో ఏర్పాటు చేసిన సమావేశంగా కనపడుతున్నదా? పైగా సుబ్బారెడ్డిగారి దృష్టిలో జిల్లా అంటే నెల్లూరు టవును మాత్రమే వున్నట్లుంది. ఆయన్ను టవున్ కాంగ్రెస్ ప్రెసిడెంటునుజేస్తే సమర్థవంతంగా పనిచేయగలుగుతాడేమో!

మొక్కుబడిగానైనా ఒక సమావేశం పిలిచారు; పరమానందదాయకంగా వుంది!

ఎవరిది అధిక మెజారిటీ?

జిల్లాలోని మేజర్ పంచాయితీలలో తన 'పొదలకూరు' మెజారిటీలో ఫస్ట్ (1771) అని గర్వంగా చెప్పుకున్నారు శ్రీ [illegible] నారసింహారెడ్డి, ఇప్పటివరకు అందినవివరాల ప్రకారం ఆయన మాటను కాదనలేకున్నాము. అన్ని పంచాయితీల వివరాలు తెలిస్తేకాని ఏది తేల్చి చెప్పలేముకదా!

మైనర్ పంచాయితీలలో [illegible] జిల్లా ఫస్ట్ వచ్చినట్లుంది. ఇక్కడ కాంగ్రెస్, శ్రీ [illegible] రెడ్డి [illegible] రామిరెడ్డి, బి జె పి పర [illegible] 1957 ఓట్లు తేడాతో నెగ్గారు.

నీటిమట్టం

కనిగిరి రిజర్వాయరు	18 . 4 అ.
సర్వేపల్లి రిజర్వాయరు	4 . 8 అ.
నెల్లూరు చెరువు	14 . 8 అ.

నెల్లూరు బజారు

మొలగొలుకులు	పుట్టి (పాతవి)	2500-00
,,	(క్రొత్తవి)	1600-00
మసూరి		1950-00
ఐ.ఆర్. 20		1650-00

శ్రీ పెనుశిల నరసింహస్వామివారి దేవస్థానం - పెంచలకోన

టెండరు నోటీసు

నెల్లూరు జిల్లా రాపూరు మండలము, పెంచలకోనలో వెలసియున్న శ్రీ పెనుశిల నరసింహస్వామివారి దేవస్థానమువద్ద ఈ క్రింది పనులు చేయుటకు సీల్డు టెండర్లు తే 31-3-88 వరకు గం. 10-00 ల వరకు కార్యనిర్వహణాధికారిచే తీసుకొనబడును. అదేరోజు ఉదయము గం. 10-30 నిలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున టెండర్లను కార్యనిర్వహణాధికారిచే తెరువబడును. పనివివరములను దేవస్థానము కార్యాలయము వద్దకు వచ్చి తెలుసుకొనవలెను. పనులను తే 30-4-88 ది లోపల పూర్తి చేయవలయును.

1) వెల్లవేయుట రంగులువేయుట (సున్నము, ఎగ్గి రాంతోసహా) :

సత్రం [illegible] గదులు-42, [illegible] రూములు-8, దేవస్థానము కార్యాలయము భవనము ప్రహరీగోడ, [illegible], స్నానపు గదితో కలిసి, [illegible] షెడ్లు-2, స్నానపు గదులు-6, సీవ్వట్టాంకులు-3, బావులు-5, మోటారు షెడ్-1, షాపు రూములు-3, శ్రీ స్వామివారి దేవాలయము ప్రహరీగోడ (ఎరుపు తెలుపు పట్టీలు పెట్టవలయును). గదులకు ఇప్పుడు ఉన్నట్లుగనే బయటివైపు [illegible], లోపలివైపు [illegible] వాడవలెను. దేవస్థానము ప్రహరీగోడకు ఎరుపు కావురాయి రంగు వాడవలెను. డిపాజిట్టు రూ. 500/-

2) పందిళ్ళువేయుట, తిరిగి విప్పుకొనిపోవుట (కర్ర, రాటి [illegible] తాళ్ళతోసహా) మరియు 'క్యూ' నిర్మాణము :-

దేవస్థానము ఆవరణము, వెలుపల వైపున ఈ క్రింది కనుపరచిన కొలతలతో పందిళ్ళు వేయవలయును. పందిరి విస్తీర్ణము అడుగులలో 10X60, 10X50, 10X50, 20X80, 11X18, 8X55, 8X20, 10X15, 10X65, 16X28, 15X18, 40X66, 6X32, 12X65, 23X16, 12X50, 10X10.

క్యూ వివరములు అడుగులలో :- 2½ అడుగు వెడల్పుతో 70 అడుగులు పొడవు 3 వరుసలు, 50 అడుగులు పొడవు 2 వరుసలు మరియు 18 అడుగులు పొడవుతో రెండు వరుసలు నిర్మించవలయును. పందిళ్ళను 31-5-88 తేది వరకు మంచి కండిషనులో విప్పకుండా ఉంచవలెను డిపాజిట్టు రూ. 1000/-

3) పుల్లకోతకోయుట, రోడ్లు బాగుచేయుట, రోడ్డు కిరువైపుల చెట్ల కొమ్మలు పొదలు నరికి బాగుచేయుట :-

దేవస్థానము చుట్టూ ఉత్తరమువైపు, దక్షిణమువైపుగల బండ్లరొడ్లు, శ్రీ అమ్మవారి దేవాలయము, తోట పరిసర ప్రాంతములు, గుడితోట, లోకోనయందుగల వాగుకు ఇరువైపులా. ట్రాన్స్‌ఫార్మర్‌కు తూర్పు భాగమున పుల్లకోతకోసి శుభ్రము చేయవలెను. బస్సులుపోవు డైవర్షన్‌రోడ్డు రిపేరు చేయవలయును. లోకోన వాగుయందు [illegible] నిర్మాణము చేయవలయును.

డిపాజిట్టు రూ. 500/-

4) ఎలక్ట్రికల్ డెకరేషన్ :-

శ్రీ స్వామివారి దేవాలయ రాజగోపురమునకు కలర్ బల్బులు-200 (25 [illegible]), శ్రీ స్వామివారు, శ్రీ అమ్మవారు ప్రతిమలు, వెల్‌కం బోర్డు-1 [illegible] చక్రములు-2, స్వాగతము బొమ్మలు-2, ట్యూబులైట్లు-150, సీరియల్ సెట్లు-900, ఫోకసింగులైట్లు-10, త్రిక్కు బోర్డులు-20, మైకుసెట్లు-2, జనరేటర్లు 2 K-W-2, 1 K-W-1, 3 దేవాలయములు, గుడి తోట విద్యుత్ అలంకారము తే 27-4-88 నుండి 1-5-88 ది వరకు చేయవలయును.

డిపాజిట్టు రూ. 1000/-

5) షామియానాలు, పర్నిచరు :-

కుర్చీలు-150, టేబుల్సు-10, జంపకాణములు-50, సీవ్వ్రమ్ములు-12, షామియానాలు 30X15-2, స్టీలు [illegible]-10, టార్పాలిన్ (సూపర్) 24X12-3. తే 28-4-88 ది నుండి 1-5-88 వరకు దేవస్థానము వద్ద ఉంచవలెను.

డిపాజిట్టు రూ. 250/-

గమనిక : టెండరు పనివారలకు ఎవ్వరికిని భోజన, కాఫీ, టిఫిన్ వసతులు చేయబడవు. సామానులు తెచ్చుటకు తీసుకొనిపోవుటకు పనివారలకు ప్రయాణ ఖర్చులను టెండరుదారులే భరించుకొనవలెను. డిపాజిట్టు పైకమును బ్యాంకు డ్రాఫ్టు ద్వారాగాని రొక్కముగాని దేవస్థాన కార్యాలయములో చెల్లించి రశీదు పొందవలయును. మీ వస్తువులను మీరే జాగ్రత్త చేసుకొనవలెను. ఏకారణము తెలుపకుండానే ఏ టెండరునైన నిరాకరించుటకు కార్యనిర్వహణాధికారిగారికి అధికారము కలదు. ఇతర వివరములు దేవస్థాన కార్యాలయమునకు వచ్చి తెలుసుకొనవచ్చును

పెంచలకోన
15-3-1988

యం. పెంచలయ్య B.A
కార్యనిర్వహణాధికారి.

మొదటిపేజీ తరువాయి

[illegible] సమావేశమయ్యే [illegible] నిర్ణయించారు. [illegible] వెంగళరావుకు [illegible] ప్రకటించారు. [illegible] తెలుగుదేశంతో [illegible] ఇచ్చిపుచ్చుకున్నట్లు వుంటుంది. రాష్ట్ర [illegible] రాజకీయాలలో తెలుగుదేశం ఒంటరి అయ్యే ప్రమాదం వుంది. అందువల్ల ఇటు కాంగ్రెస్, అటు దేశం నాయకులిద్దరూ [illegible] ఓటింగు జరగకుండా అన్ని జాగ్రత్తలూ తీసుకుంటున్నారు.

○ ○ ○

రాజ్యసభ నియామకంద్వారా పి సి సి అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు కేంద్రంలో తన పట్టును మరొకసారి ప్రదర్శించారు. ఈ టిక్కెట్ కోసం శ్రీ రాయపాటి సాంబశివరావు, శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి బాగాగట్టిగా ప్రయత్నించారు. శ్రీ జనార్దనరెడ్డి పేరుకూడా వినవచ్చింది. కాని వెంగళరావు [illegible] వారందరినీ ప్రక్కకు తోసేశాడు.

పిసిసి అధ్యక్షుని మార్పు విషయంలో కూడా వెంగళరావు కేంద్రం నుంచి [illegible] వ్యవధి పొందినట్లు [illegible]. ఆయన మొన్న హైదరాబాదుకు వచ్చినప్పుడు జిల్లా కాంగ్రెస్ కమిటీలను పునర్వ్యవస్థీకరిస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పట్లో పి సి సి మార్పు వుండదని నిరంగా తెలియబర్చే ఆయనీ ప్రకటన [illegible] దని పరిశీలకుల అభిప్రాయం.

జమీన్ రైతు చందా

సంవత్సరం చందా	రూ. 50-00
ఆరు నెలలకు	,, 26-00

విడిప్రతి ఒక్కరూపాయి

ఇల్లు బాడుగకుఇవ్వబడును

నెల్లూరు సెంటరు [illegible] పోస్టాఫీసురోడ్డు జిల్లాపరిషత్ ఆఫీసు ప్రక్కన, సూతన కట్టుబడితో అన్నివసతులు కలిగిన ఐదు రూములు గల ఇల్లు బాడుగకు ఇవ్వబడును. 24 గంటలు మంచినీరు వసతి గలదు. 3 ఫేసే కరెంటు గలదు. వివరాలకు

న్యూ డీలక్స్ లాడ్జి
టవునుహాలు ఎదుట
ట్రంకురోడ్డు - నెల్లూరు
ఫోన్ - ఆఫీసు : 6048 - ఇంటి : 7241

నీళ్ళు నీళ్ళు నీళ్ళు
వ్యవసాయమునకు, తోటలకు,
పరిశ్రమలకు, స్థలములకు

భూగర్భ జల పరిశోధన

బోర్‌వెల్సుకు, ఫిల్టరు పాయింటులకు, బావులు లోతుచేయుటకు జియోఫిజికల్ సర్వే చేయబడును

బోర్‌వెల్ కన్సల్ టెంట్సు

రాజాపాన్సీ [illegible] ప్రొవిజనల్ స్టోరువద్ద, రైల్వేగేటు దగ్గర, సూళ్లూరుపేట - నెల్లూరు జిల్లా.

ఉగాది శుభాకాంక్షలతో

శ్రీ గణేష్ ఆటో జెరాక్స్

ఫోన్ 7191

అమోనియా ప్రింటింగ్
జాబ్‌టైపింగ్ అండ్ డూప్లికేటింగ్
[illegible] ఎదురుగా, నెల్లూరు 3

అకౌంటెంట్ కావలెను

అకౌంట్సుక్లర్క్ & సేల్సుమాన్ కావలెను.

సంప్రదించండి

జాన్ ట్యాటి ఫర్నిచర్
ఎ సి సెంటర్ - నెల్లూరు.

కావలి సబార్డినేట్ జడ్జికోర్టులో

EP 50/80 OS 12/68

గుర్రేటి వెంకటేశ్వర్లు - డి హో

1) యేలూరి హరిశ్చంద్రారెడ్డి (మైనర్)
2) యేలూరి శ్రీనివాసులురెడ్డి
3) యేలూరి నాగభూషణమ్మ - JD ల్

Margao అనువారికి

జా నెంబరు 2,3 JDRల వలన EP దాఖలు చేసుకొని భూములను జప్తి చేసి EP షెడ్యూలు దాఖలా జప్తి చేయబడిన ఆస్తులకు యాలం షరతులు నిర్ణయించుటకు గాను O21-R66 నోటీసు నిమిత్తం కేసు 28.3.88 తేది వాయిదా వేయబడియున్నది. ఆ దినం మీరు పై కోర్టువారి ఎదుట హాజరయి మీకుగల ఆక్షేపణలు తెల్పుకోవలసియున్నది. లేనియెడల మీ పరోక్షమందు యక్సపార్టీగా తీర్మానించబడును.

వై. జానకిరామయ్య
డి హో అడ్వకేటు - కావలి

కావలి సబార్డినేట్ జడ్జికోర్టులో

E. P. 50/80

O. S. 12/68

గుర్రేటి వెంకటేశ్వర్లు - డి హో

1) యేలూరి హరిశ్చంద్రారెడ్డి (మైనర్)
2) యేలూరి శ్రీనివాసులురెడ్డి
3) యేలూరి నాగభూషణమ్మ - జెడిలు

Mar ao అనువారికి

ఈ నంబరున దావా డిక్రీహోల్డరు ఇ పి దాఖలు చేసుకొని 2, 3 జడ్జిమెంటుడెటార్లు అయిన మీయొక్క ఆస్తి జప్తికోసం O 21 R 54 (1) A జప్తి నోటీసు నిమిత్తం 28-3-88 తేది వాయిదా వేయబడివున్నది ఆదినం మీరు ఇద్దరు పై కోర్టువారి ఎదుట హాజరయి మీకుగల ఆక్షేపణలు తెల్పుకోవలసినది లేనియెడల మీ పరోక్షమందు యక్సపార్టీగా తీర్మానించబడును.

- వై జానకిరామయ్య
డి హో అడ్వకేటు - కావలి

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా, నా కక్షిదారుడు మంగళూరు [illegible] S/o వెంకటకృష్ణారెడ్డి [illegible] నెల్లూరు జిల్లా. ఈ క్రింది షెడ్యూలు దాఖలా భూమిని శ్రీ [illegible] S/o రామసుబ్బారెడ్డి [illegible] వారివద్దనుండి కొనుగోలు చేయుటకు అగ్రిమెంటు చేసుకొని [illegible] సదరు షెడ్యూలుదాఖలా భూమిపై [illegible] ఆక్షేపణలు వున్నయెడల ఈ నోటీసు ప్రచురణ అయిన 10 రోజులలో తెలుపుకోవలెను. అలా తెలుపుకోనియెడల సదరు భూమిపై నా కక్షిదారునకు సర్వ అధికారములు సంక్రమించునని తెలియజేయుచున్నాను.

షెడ్యూలు: నెల్లూరుజిల్లా [illegible] మండలం [illegible] గ్రామంలో పట్టా నెం. 610, సర్వే నెం. 330/2 [illegible] లో 0.60 సెంట్లు మెట్టభూమికి హద్దులు:

[తూ] [illegible], [ప] [illegible], [ఉ] [illegible], [ద] [illegible] పుల్లారెడ్డి.

—[illegible]
అడ్వకేటు, నెల్లూరు.

శతదినోత్సవాల పేరుతో లక్షలు తగలేయడమెందుకు?



"స్వర్ణకమలం"లో బాలప్రియ, వెంకటేష్, నిర్మాత శ్రీనివాస్

ఎ. ఎం. సి. ప్రొడక్షన్స్ అధినేత వి. దొరస్వామిరాజు నిర్మించిన "కిరాయి రాదా" చిత్రం విజయవంతంగా వంద రోజులూ పూర్తిచేసుకుంది. అంతా అనుకున్న శతదినోత్సవం జరుపుకోలేదు. అందుకుగల కారణాలను నిర్మాత ఇలా వివరించారు: "అసలు చిత్రవిజయానికి కారకులు రజ్జు పెట్టి, టొక్కొట్టుకొని చూసే ప్రేక్షకులు. అందరిలాగ ప్రేక్షకులమధ్య కూర్చుని మేమూ సినిమా చూశాం. అలా కాకుండా ఎక్కడో దూరంగా మద్రాసులో ఏ సైకిస్టార్ హోటల్లోనో కూర్చొని ఎవరికోసమో వ్యయప్రయాసలకోర్చి, వేలకొద్దీ రూపాయలు ఖర్చుపెట్టి, ఈ సినిమా తీయడం మాకిష్టం లేదు. మేము ప్రేక్షకులతో కలిసి సినిమా చూడాలనుకున్నాం. అందుకే, ఇటీవల శతదినోత్సవాలు జరుపుకోవడానికి మాకు ఆసక్తి చూపించలేదు.

"ఈ చిత్రం విడుదలకు ముందు మేము ఎన్నో ఆశలు పెట్టుకున్నాం. ఈ చిత్రం ద్వారా మా అబ్బాయి వెంకటేష్ ను హీరోగా పరిచయం చేయాలన

జమీన్ రైతు చందా

సంవత్సరం చందా రూ. 40.00
ఆరు నెలలకు „ 20.00
[illegible]

కావలి డి॥ ము॥ కోర్టులో

E. P. 34/87 O. S. 505/74

శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం [illegible] Rep. by E. O. [illegible]

[illegible] (died) [illegible]

W O [illegible]

ఈ దావాలో [illegible] 28.3.88 తేదికి వాయిదా వేయబడి యున్నది. ఆ దినం పగలు 10.30 గంటలకు పై కోర్టువారి ఎదుట మీరు హాజరయి ఆక్షేపణలు తెల్పుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు ఏకపక్షంగా తీర్మానించబడును.

-యం. [illegible]ప్రసాద్
అడ్వొకేటు

గూడూరు డి॥ము॥ కోర్టులో

E. P. No 90/84

O. S. No. 86/80

[illegible]

Sk. [illegible]

పై కోర్టులో [illegible] 28.3.88 తేదిన పగలు 10.30 గం॥ నుండి సాయంత్రం 5 గం॥ వరకు బహిరంగముగా వేలము వేయబడును. [illegible]


- షెడ్యూలు -

[illegible] గూడూరు పట్టణం [illegible] నం. 15 [illegible] 2 అంకణముల [illegible]

మార్కెట్ విలువ రు. 2000/-
అమీనా విలువ రు. 2500/-
వేలం వాయిదా తేది 28.3.88

పి. సుధాకర్
డి హో అడ్వొకేటు

వీడియో కవరేజ్



[illegible] కార్యక్రమాలు మరియు అన్ని సందర్భాలలో అతి [illegible] వీడియో కవరేజ్ చేయబడును.

సంప్రదించండి
ఫోన్ : 7405

[illegible] వీడియో [illegible]

అతివృష్టి, అధిక ధరలు, యుద్ధ భయం, ప్రముఖుల పదచ్యుతి, మృతి

ఏడాది పొడుగునా ఏదో ఒక ఉపద్రవమే!

[illegible] ప్రజా [illegible] ఉత్తర భారతమున రాజకీయ, ప్రాకృతిక కల్లోలములుండును. వర్షములు బాగుగ పడును. [illegible] ధరలు కూడ పెరుగును. సుప్రసిద్ధ ప్రముఖుల అధికార చ్యుతి, పలుగురు ప్రముఖుల వియోగము కల్గును. [illegible] విరోధములు అధికముగును. [illegible] కీర్తి తగ్గిపోవును.

నవనాయకుల ఫలితము

ఈ సంవత్సర రాజు శుక్రుడైనందున ప్రజల భాగ్యవృద్ధి, వ్యవసాయ ఫలవృద్ధి బాగుగనుండును. ప్రజలయందు కామోపద్రవములు ఎక్కువగును.

బుధుడు మంత్రియు సేనాధిపతియునై నందున అకాలవర్షములు కురిసి, ప్రజలలో పాపకృత్యములు పెరుగును.

శని సస్యాధిపతి యగుటవలన సువ్వులు [illegible] ధాన్యములు పలించును. [illegible]

[illegible]

అర్ఘ, మేఘాధిపతి కుజుడైనందున [illegible]

రసాధిపతి చంద్రుడగుటవలన [illegible] పాలు, ఎక్కెర వంటి రసవస్తువుల ధరలు [illegible]

నీరసవస్తువుల కధిపతి శని యగుట వలన మాంసము, [illegible] తయారైన వస్తువులు, లోహముల ధరలు స్వల్పముగ తగ్గును.

మేష సంక్రాంతి ఫలము

13.4.88 తేది [illegible] బుధవారము [illegible] మేషరాశియందు ప్రవేశించుటవలన [illegible] ప్రజాక్రమములు పెరుగును. [illegible] భారతదేశమునందు సుభిక్షత యుండును.

ఆర్ద్రికార్తె

21.6.88 తేది [illegible] సప్తమి మంగళవారమున పున్వసు నక్షత్రమునందు

'విభవ' పంచాంగ శ్రవణం

★

శ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు ఎం. ఎ.

సూర్యుడు ఆర్ద్రి కార్తె ప్రవేశము చేయుట వలన దేశమున పైర పంటలవృద్ధియు; నైరుతి [illegible] వరదల వల్ల అధికనష్టము కల్గును.

గ్రహణములు

11.9.88 తేది ఆదివారమునందు 7.30 మొదలు 9.50 గంటల వరకు సూర్యగ్రహణము. అర్ధబింబమాత్రమే గ్రహణము. [తేది 20.3.89 సోమవారము రాత్రి గంట 7.15 మొదలు 11.0 వరకు సంపూర్ణ చంద్ర గ్రహణము.]

మౌఢ్యములు

ఏప్రిల్ 20. 1988 మొదలు మే నెల 20 తేది వరకు మేషరాశియందు గురువు అస్తంగతుడగుటవలన గురుమౌఢ్యమి. [illegible] దేశ [illegible] రాష్ట్రీ

[illegible] అతివృష్టి [illegible] ఉత్తర ప్రాంతమున [illegible] అభ్యాసము [illegible] సుప్రసిద్ధ ప్రముఖుల [illegible]

1988, జూన్ 8 మొదలు జూన్ 18 వరకు; మరల 1989 ఫిబ్రవరి మొదలు సంవత్సరాంతము వరకు శుక్రమౌఢ్యము. ఈ సమయములలో ప్రముఖ వ్యక్తులకు [illegible] వాహన ప్రమా దములు, ప్రజానష్టము కల్గును.

కుజస్తంభన యోగము

1988 జులై మొదలు 1988 డిసెంబరు వరకు మీనరాశియందు కుజుడు సంచరించును. అందుకే అక్టోబరు [illegible] నుండి డిసెంబరు మొదటివారము వరకు

[illegible] వర్షములుండును. [illegible] నక్షత్ర సంచారమునేయును [illegible] ఉండును.

మకరసంక్రాంతి పురుష ఫలము

కాలపురుషుడైన [illegible] మకరసంక్రాంతి పురుషుడుగ చెప్పబడినది. తేది 14.1.1989 శనివారం సూర్యోదయ కాలమున సూర్యుడు మకర రాశియందు [illegible] దేశ వాయవ్య ప్రాంతమున అరిష్టసూచనలు కలవు. [illegible] పరిపాలకుల పతనము [illegible] ఇతరదేశస్థులతో స్వల్ప యుద్ధములు అనేక పర్యాయములు జరుగును. వరదలు, సుడిగాలులు ఏర్పడి అధిక నష్టములు కల్గును. సర్వ [illegible] తగ్గిపోవును.

తుఫాన్ ప్రమాదం

నవంబరు మొదటివారము, [illegible] డిసెంబరు మొదటి వారమున; కుజుడు ఉత్తరాభాద్ర రేవతి నక్షత్ర గమనకాలమున మూడుపర్యాయములు దేశము

—౩రవ 10 వ పేజీలో

శివారెడ్డి పద్యాలు

కాంగ్రేసు విజయభేరి

ఎక్కడబట్నా కాంగ్రెసు
[illegible] ఓట్లు, ఎన్నో
[illegible]
దుక్కెదురు తెలుగుదేశము
[illegible]

ఎక్కడ కాంగ్రెసు పార్టీ
యెక్కడ యీ తెలుగుదేశ మెక్కడ, రామ్
వెక్కడ యీ రామారావు
వెక్కడ, యీ [illegible]

అమిత భక్తి నాకు అన్న రామారావు
పేదబెపితె అమితపిచ్చ మనుషు,
[illegible]
యింతలోనె నాలొ [illegible]?

పనికిరాదు యింక పదవి వ్యామోహమ్ము
ఎన్నికల్లొ [illegible]

చెప్పగాదు అయ్య చీఫ్ మినిష్టరుగారు
[illegible]

ఇనమడుగు పంచాయతీ

పైకిచెప్పనావు ప్రసిడెంట్ను [illegible]
పేదవాణ్ణి రైతు సోదరుణ్ణి
[illegible]
[illegible]

[illegible] చెట్టించి, గంటించి
[illegible]
పున్ననిజం చెప్ప వృద్ధకాంగ్రెసోణ్ణి
ముందువెనుక [illegible]

అమరజీవి రేఖాల

అమరజీవిపేవు అయ్య [illegible] రెడ్డి
[illegible] గొప్ప దాతవీవు
నీ చరిత్ర గాథ [illegible]
గర్వకారణమ్ము గౌరవమ్ము!

కొత్తసర్పంచ్‌లువీరు!

[కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌ల పేర్లు మండలాల వారీగా దిగువనిస్తున్నాము]

గూడూరు మండలం

అయ్యవారిపాళెం: యంద్రపాటి సంపూర్ణయ్య; చెన్నూరు: సీకిరెడ్డి దశరధరామిరెడ్డి; దివిపాళెం: పి. వెంకటేశ్వర్లు; [illegible]: గొర్తల పెంచలయ్య; [illegible]: శ్రీపతి వెంకటయ్య; [illegible]: ఎల్లంరాజు వెంకటసుబ్బారావు; [illegible]: వాకాటి మస్తాన్‌రెడ్డి; [illegible]: ఎల్లంరాజు [illegible] [illegible]

[illegible] సింహాద్రి ప్రకాశరావు; ఎగువరాజుపాళెం: కె. రామచంద్రరాజు; [illegible]: పి. రాధాకృష్ణారెడ్డి; కలవకొండ: బి. రాఘవయ్య; [illegible]వారిపాళెం: పి. వెంకటరాజునాయుడు; [illegible]: [illegible] రాఘవయ్య; [illegible]: ఎల్లా సుబ్బారెడ్డి; [illegible]: పి. శ్రీరామచంద్రయ్య; పల్లమాల: పేరేడి [illegible]రెడ్డి; [illegible]వారిపాళెం: [illegible] రామమోహనరెడ్డి; [illegible]: గుంటపూడి [illegible]; [illegible]: [illegible] మస్తానయ్య; [illegible] [illegible]

వాకాడు మండలం

[illegible]

చిల్లకూరు మండలం

[illegible]

—౩రవ 10 వ పేజీలో

అసలైన ఆల్సేషియన్ కుక్కపిల్ల
జెర్మన్ షెపర్డ్ అమ్మబడును.

పెడిగ్రి పేపర్స్‌తో (సర్టిఫైడ్). 1½ సంవత్సరము వయస్సుగల అసలైన అల్సేషియన్ కుక్కపిల్ల అమ్మబడును.

వివరములకు :

నెల్లూరు పశువులాసుపత్రి ఫోన్ : 6517 లేక
టి. వి. గోపాలరెడ్డి: పోతిరెడ్డిపాళెం-నెల్లూరు

కళాభారతి — ఆర్.ఆర్. వీధి, నెల్లూరు.

[illegible] ప్రారంభం [illegible] సంవత్సరం చందా రూ. 116.00 (సభ్యత్వ ప్రవేశం-మే 88 నుండి ఏప్రెల్ 89 వరకు) [illegible] ప్రతినెల [illegible] కార్యక్రమం. అన్నీ [illegible] జరుగును.

8.5.88 న [illegible] నృత్యప్రదర్శన.

[illegible]

జిల్లావార్తలు

(4 వ పేజీ తరువాయి)

తండ్రి మాటలకు శ్రీ రాజా పొంగి పుత్రికా వాత్సల్యం అనుభవించారు.

ముత్తరాసు ధ్యానం మీటింగు

ముత్తరాసు హైస్కూలు పూర్వ విద్యార్థుల సమావేశం జరిగింది. ఈనాటి మేనేజరు శ్రీ వి. రామబ్రహ్మారావు అధ్యక్షులు. అసిస్టెంట్ ఎడిటర్ శ్రీ ఎం. సూర్యనారాయణారావు, క్రాంతి మేనేజర్ శ్రీ పి. త్రిపురనేని, స్టెనిసిను శ్రీ వారా వేణుగోపాలకృష్ణ, సైకైటి అధ్యక్షుడు శ్రీ ఆర్. వేంకటేశ్వరరెడ్డి, ఉయ్యూరు సుబ్బారావు, కాసుమాల రమణారెడ్డి, రామయ్య, పి. కాశీరావు తదితరులు మాట్లాడారు. శ్రీ వి. ప్రభాకరరావు స్వాగతం, శ్రీ వాగ్యేరరావు వందనాలు చెప్పారు.

పేదలకు పట్టాల అటవీభూమిచ్చారు

పుట్టపాడు మండలంలో 400 ఎకరాల మిగులుభూమిని పేదలకు పంచడం, వారి వద్ద అంతా రివరకు అటవీశాఖకు చెల్లించాలనే నిబంధన విరమించుకోవడం అని సిపిఐ నాయకులు పుట్టపాడు మండలాభ్యుదయం శ్రీ ఏ. వి. నారాయణరెడ్డి. పుట్టపాడు, మిగతా గ్రామాలైన అల్లాపురం, కారుకూర్, సన్నువారిపల్లి, కాలుపల్లిలో భూమి లేని పేదలకు ఒక్కొక్కరు భూమిలేదా ఇవ్వకుండా, అలాగే అటవీశాఖకు మరోపు కట్టారట.

సినిమా వార్తలు

(7 వ పేజీ తరువాయి)

చిత్రాల ప్రైటిల్స్ అయిపోయున్నాయి. "అదిగో ఇక్కడ" అని ప్రతి రోజూ ఒక్కొక్క చిత్రం పేరుతో "ఇదిగో ఇక్కడ" అని ప్రేక్షకులతో చిత్రంచిత్రం మరో చిత్రం పేరు "గురు మను శీర్షికలు".

నిర్మాతలు దర్శకులు ఇంకా ఎంతో మంది

మంగళంపల్లి బాలమురళీకృష్ణ చిత్ర నిర్మాణం

ఎ. వి. యం. వారి "భక్త ప్రహ్లాద" క్రాంతి చాందుగా గతించిన చిదుర గాయకుడు మంగళంపల్లి బాలమురళీకృష్ణ కొన్ని ప్రత్యేకాంశాలు సమకూర్చారు కూడా. ఈ చిత్రం ఇంకా కొన్ని రోజులలో పూర్తి కానుంది. ఈ చిత్రాన్ని తీయాలనే సంకల్పం ఎంతో ఉంది. ఆది దివిలం ఓ రూపానికి వచ్చింది. తదుపరి ద్వితీయ కళాత్రం అత్యధిక సమకూర్చిన ఓ కథను ఆ మిత్రుల తో "లైవ్‌వక్కు ర్‌లైవ్" చేయను నిర్మించడానికి పూనుకున్నాడు. షెనుకాడు ఉనకి మనుమరాలు వైజయంతి ఈ చిత్రంలో నాయక స్వయంగా కొన్ని పాటలు పాడనుంటారా. బాలమురళీకృష్ణ, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, వాణి జయరాం, హిందీ గజల్స్ గాయని పీనవ మసాసీ, బాలమురళీకృష్ణ కుమార్తె మగధి ఈ చిత్రంలో మరికొన్ని పాటలు పాడారు. సంగీతం బాలమురళీకృష్ణ. "ఇప్పటికైనా.. దుమ్మం దుమ్మం చిత్రాలకు నేనెంతో ఋణ గెత్తి పోయాను. ప్రేక్షకులు ఆలాంటి చిత్రాలు కోరుకున్నారు గనుకే నిర్మాతలు ఆలాంటి చిత్రాలు తీస్తున్నానుంటున్నారు. మంచి కథాగమనం గల చిత్రాల వంట ప్రేక్షకుల దృష్టి మరల్చేలా చేయడమే మా ధ్యేయం. అందుకే స్వంత చిత్ర నిర్మాణానికి తవ్రమించాను" అన్నాడు బాల మురళీకృష్ణ.

ఉగాది శుభాకాంక్షలతో

P

పినాకిని రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి

పాల పంచాయితీ ఆఫీస్ బిల్డింగ్.అనితాలు ప్రక్కన

8/18 పాత పోస్టాఫీస్‌రోడ్, నెల్లూరు-524003. ఫోన్ 3021 పిపి

1988-89 సంవత్సరంలో జూనియర్ ఇంటర్‌మీడియట్ (తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియంలలో) అడ్మిషన్లు జరుగుతున్నవి. విద్యార్థినీ, విద్యార్థులకు ప్రవేశము కలదు. సూరన వద్దకిలో అనుభవజ్ఞులైన లెక్చరర్లచే సుశిక్షణ ఇవ్వబడును. హాస్టల్స్ మరియు ట్రెప్ సేవలకు స్వయంగా రు. 10 లక్షలు ఆఫీసులో సంప్రదించును, పోస్టు ద్వారా పొందగోరువారు రు 15 లు M.O. లేక D.D. పంపవలెను.

శ్రీమతి బి. లావణ్య,
కరస్పాండెంట్.



ఫీజు ధరలు

రెండు ఎకరాలలో అన్నిరకాల పంటలు పండించే రైతుకు ఎకరాకు ఎంత ఫీజు వసూలు చేస్తారు? అనే ప్రశ్నకు "ఎకరాకు ఎన్నో ఫీజు వసూలు చేయడం జరుగదు. ఇంతకు ముందు ఎకరాకు ఇంత అని ఫీజు వసూలు చేసేవారం. ఇప్పుడు ఆ పద్ధతి లేదు. ఎకరాకు ఎంత ఫీజు వసూలు చేయాలనే విషయం ఎవరికీ తెలియదు. ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు వసూలు చేస్తున్నారు. ఇది

తెలుగుదేశమే కాంగ్రెస్‌ను మించేటట్లుంది!

[illegible] ప్రత్యక్షపాళెం ప్రజలు [illegible] ఓటమిని [illegible] విజయపూర్వకం [illegible] సమితిలో [illegible] ప్రైవేటు కరాలు గతేడాది తప్పిపోయే బట్టలేరు. [illegible] పూడుకుంటలేదు. [illegible] గోపాలకృష్ణారెడ్డి అధ్యక్షతన

> **పంచాయతీ ఎన్నికల సమీక్ష**
> (2వ పేజీ తరువాత)

[illegible] ఆనేక సౌకర్యాలతో అందాలు దిద్దుకుంది; అన్న [illegible] హయాంలో ఏమి అభివృద్ధి చూపులాతో మరి. గోపాలకృష్ణారెడ్డి జి. ప. చైర్మన్‌గా వున్నప్పుడు [illegible] సమితి ప్రెసిడెంటు, [illegible] సర్‌పంచ్. ఇప్పుడు జి. ప. [illegible] సర్‌పంచ్ మండల ప్రెసిడెంటుగా, సమితి అధ్యక్షుడు సర్‌పంచ్ అయ్యారు. [illegible] సంతోషం. అన్నివేల జనాభాఉండే [illegible] ప్రత్యేక పాదుకు కావడానికి [illegible]

[illegible] మండలం అధ్యక్షుడుగా ఓడిపోయిన శ్రీ [illegible] ప్రకాశరెడ్డి, రామన్నపాళెం సర్‌పంచ్‌గా ఎన్నికైనారు. [illegible] అనుకున్నట్లే [illegible] పోటీగాలయ్యారైంది. [illegible] ఇంటకూడా గెలవలేదనే అవఖ్యాతి తప్పిపోయింది సంతోషం.

సైదాపురం మండలం అధ్యక్షులకు ఓడిపోయిన శ్రీ మన్నారపు సిద్దయ్య, సైదాపురం గ్రామం శాశ్వతంగా తన స్వంతమని రుజువు చేసుకున్నారు; సర్‌పంచ్‌గా విజయం పొందారు. మండలంలోకూడా మొదటనే కాంగ్రెస్‌కాకుండా పోవడం సిద్దయ్య కౌర

[illegible] కాంగ్రెస్‌వారులు తప్పు [illegible] కాంగ్రెస్‌కై వుండేది.

మండల కేంద్రమైన [illegible] వరుపూరు మండలా కావడం; [illegible] అభ్యర్థివిపోయి [illegible] రావడం; స్థానబలంతో వనుపూరువాసులు పోర్దన్యానికి దిగడం, దాని పై పోలీసు కాల్పులు, పోలింగు నిర్వహించడం దురదృష్టకరమైన విషయం. [illegible] ప్రత్యేకంగా పోలింగుబూత్ పెట్టడం అవసరం. కలెక్టరుగారు ఈ విషయంలో వెంటనే చర్యలుతీసుకోవాలి.

[illegible] 'నాయకురాలు' శ్రీ [illegible] రంగనాయకమ్మ స్వయంగా పోటీచేసి ఓడిపోవడం పేర్కొనదగిన విశేషమే.

కోట పోటీలేకుండా నల్లపరెడ్డివారిదైతే; వాకాడును [illegible] పోటీలో మంచి మెజారిటీతో జనార్దనరెడ్డి వర్గం నిల్చుకున్నది. అట్లనే [illegible] మాజీ జి. ప. చైర్మన్ శ్రీ ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి తనఅభ్యర్థిని గెల్పించుకోగలిగారు. [illegible] ఎన్నికలు [illegible] గెలుపుగర్వం [illegible]

పోటీలేకుండా కాంగ్రెసు రావలసిన ఇందుకూరుపేట మండలాధ్యక్షుడు శ్రీ [illegible] రామచంద్రారెడ్డి స్వంత పంచాయతీ అయినకుడితిపాళెంను తెలుగుదేశంఅప్ప గించారు. అట్లనే గనుపాటి స్వస్థానమైన ఇందుకూరుపేట, కొత్తూరులు పరమ నగర మయ్యాయి. జె. కె. రెడ్డి స్వగ్రామం జగదేవిపేటకూడా అదేమార్గం పట్టినట్లుంది. మార్క్సిస్టులకోటయైన నారాయణరెడ్డిపేట కాంగ్రెసుకు దక్కడం విశేషం. మైపాడు- నారాయణరెడ్డిపేట మర్యాదలే మండల కాంగ్రెస్ వ్యతిరేకుల చేతిలో పడినట్లుంది. కాని అక్కడ ఎన్నికైనవారంతరూ తెలుగుదేశీయులు కాదని, కాంగ్రెస్ పెద్దల మాట తప్పిపోరని అంటారు. అది ఇప్పు డెట్లాతెలుస్తుంది? గంగపట్నంలో పిచ్చి కాంగ్రెస్ అభిమానియైన రాయసం వెంకటేశ్వర్లు మంచి మెజారిటీతో ఎన్నికైనారు. ఒక కాంగ్రెస్‌నాయకుడు ఇక్కడ కొంచెం పప్పులో కాలువేశారని వినికిడి. అటువంటి



నాయుడుపేట సర్‌పంచ్‌గా ఎన్నికైన మాజీ కలెక్టర్ టి. మునిరత్నం

పాలిటిక్సు పుట్టిల భవిష్యత్తును ఆశించేవారికి తగదు.

వల్లిపాడు అంటే సి. పి. ఐ. నాయకుడు శ్రీ పి. వేదాచలం శాశ్వత పట్టా కొంది [illegible]. మూడు దశాబ్దాలపాటు వేదాచలం పొందున్న పంచాయతీ సింహాసనాన్ని ఈసారి కాంగ్రెస్ యువకుడు [illegible] రెడ్డి అలంకరించారు.

ఇప్పటివరకు ప్రజాజీవితములో [illegible] లోపలి [illegible] శ్రీ కె. పి. రెడ్డి కొడుకులో పోటీచేసి పరాజయం పొందడం [illegible] కంచుకోట వుండలేని విశేషం. [illegible] పెద్దిరాడట; పంచాయతీ యాదైవేలు [illegible] చేరాదట. కాని గ్రామస్తులు ఈ ప్రలోభాలకు లొంగకుండా సీసా సాక్షిగా [illegible] నాగనంపారట. ఎన్నికైన అభ్యర్థి తెలుగుదేశం మాత్రంకాదు; కాంగ్రెస్‌గా వుండాం, లేక బి. జె. పి. కి చెందాం అంటాడు.

[illegible]పల్లె అంటే [illegible] గారికి ప్రత్యక్షంగా ఆసక్తివున్న గ్రామం. గ్రామ సర్‌పంచ్‌గా పోటీచేసిన తెలుగుదేశం [illegible] శ్రీమతి రావి సుగుణమ్మ ఓడిపోయింది; ఆ పంచాయతీ కాంగ్రెసుకు చిక్కింది. సుగుణమ్మ అంటే లోగడ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారు జి. ప. చైర్మనుగా కొవ్వూరు చేయించిన [illegible]; [illegible]పల్లె సింగిల్‌విండో అధ్యక్షుడు శ్రీ రావి వెంకటయ్య సతీమణి, [illegible]పల్లె గ్రామస్తులు టికెట్‌ని ఒక పార్టీకి, దర్శాజాను ఇంకొక పార్టీకి ఇచ్చి తమ సమదృష్టిని ప్రదర్శించు కున్నారన్నమాట.

అక్కడక్కడ టపుజ ఎన్నికల పర్వాలు, దౌర్జన్యాలు, కాల్పులతో నిల్చిపోయింది. రెండు వార్డుల బ్యాలెట్ పెట్టెలు అపహరింపబడి బావి, చెరువులో వేయడం, కోవూరు తాలూకానుండి దిగుమతి చేయబడిన మార్కిస్టు సైన్యం నానా బీభత్సం సృష్టించడం జరిగింది. ఒక బూత్‌వర్ద్యూటీలో వుండిన సంగం ఎస్. ఐ. ని కర్రతో తలపై బలంగా కొట్టారు; అతను క్రిందపడిపోయారు. బ్యాలెట్ పెట్టెలు అపహరించుకొని పారిపో తున్న వారిని [illegible] సలుగురు కానిస్టేబుల్సును రాళ్ళతో కొట్టారు; మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్పగుంట [illegible]రెడ్డిని కర్రతో బాది గాయపరచారు; కాంగ్రెస్ అభ్యర్థి గుండాల [illegible] బండిపై రాళ్ళ వర్షం కురిపించారు; గుండాల [illegible] ఇంట్లోదూరి త్రిమసం [illegible] కలగాడు, ఇదువేలుట్లు దోచుకపోయారు; ఒకటవవార్డు కాంగ్రెస్ అభ్యర్థిని కొర్రిపల్లి పెంచలమ్మకు చెందిన 800 కోళ్ళు కల్గిన ఫారం తగులబెట్టారు, ఒకరు పైగా నష్టం; 10 బండులు, ఒక టీ స్టాలు, ఒక ఇల్లు

[illegible] పెట్టిన [illegible] ఇల్లు [illegible] పోయారు; ఈ సందర్భంలో అరెస్టులేమీ జరిగినట్లులేదు. 10 వార్డులలో రెండువార్డుల పోలింగు నిర్వహించింది. ఆ రెండింటి తిరిగి ఎప్పుడు పోలింగు జరుగుతుందో తెలియదు.

తెలుగుదేశం ప్రభుత్వం పట్టువల్ల మార్క్సిస్టులు [illegible] చేసుకుంటూనే ఉన్నారు, ఎక్కువ పంచాయతీలను కూడా పొందగలిగారు. తెలుగుదేశం రాష్ట్రానికి కల్గిస్తున్న అరిష్టాలలో మార్క్సిస్టుల పునర్ విజృంభణ ఒకటి.

ఆత్మకూరు తాలూకాలోని మూడు మండలాలలో కాంగ్రెసుకు మెజారిటీ పంచాయతీలు వుండే అనంతసాగరంలో వుండాలి; లేకుండే మూడూ తెలుగుదేశంవే అవుతాయి.

ఉదయగిరి తాలూకాలో కాంగ్రెసు మండలాధ్యక్షులున్న చోటకూడా కాంగ్రెసుకు మెజారిటీ పంచాయతీలు రాలే దంటున్నారు. కావలి తాలూకాలో కావలి రూరలు, [illegible] బోగోలురిప్ప తక్కిన వన్నీ తెలుగుదేశంవేనని ఇప్పటి అంచనా.

చిట్టమూరు మండలం మెట్టలో తెలుగుదేశీయులు ఒక కాంగ్రెస్ అభిమానిని పొట్టనపెట్టుకుంటే; గూడూరు మండలం చెంబేడులో గెల్చిన తెలుగుదేశం అభ్యర్థి ఇలాకా మనుషులు, ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థి తండ్రి తంమాటి కృష్ణారెడ్డి (70)ని చితకకొట్టగా ఆ దెబ్బలకు ఆతను మరణించినట్లు విన్నారు. ఇలా ఎవర్నీ అరెస్టు చేసినట్లు లేదు.

ఇప్పటంగా ఏ మండలంలో ఏ పార్టీకి ఎన్ని పంచాయతీలు వచ్చాయనేది చెప్పలేకపోయినా; కాంగ్రెస్ కంటే తెలుగుదేశంది ఆధిక్యతగావుంటుందా అనిపిస్తుంది. ★

> **పినాకినీ తీరం**
> (3వ పేజీ తరువాత)

దంచిపారేశాయట. పిల్లికాపాలకుపట్టే తెగదన్నట్లు, ఇటువంటి బెల్లిగ్రామలవల్ల అయ్యేపని కాకుండాపోదు. కానిపని అయ్యే ప్రసక్తి వుండదు. ఎంతవిరకంటే తను వాగ్రానుకాము సమర్థవంతంగా నిర్వహించామనే ఆత్మసంతృప్తి అటువంటి వారికి మిగిలితే మిగలవచ్చు. ఇంతకూ నేను చెప్పదలచింది ఏమంటే జమీన్‌రైతులో వార్త వచ్చినదానివల్ల జనార్దనరెడ్డికి చెడ్డపేరుగదానికి వీలులేదు. ఏమంటే జమీన్‌రైతు గొంతు చిన్నది, దాని పరిధి పరిమితం. అనూయాపరులు, ద్విపాత్రాభినయ పాత్రధారులు, క్లిష్టసమయంలో పార్టీ వ్యతిరేకపోయే వాళ్ళలే అధికారాలు పదవులు, [illegible] పెద్ద వారైనా పాలబుద్ధులు మారని నాయకులు విశ్రాంతి దర్శులువల్ల జనార్దనరెడ్డికి చెడ్డ జరగవచ్చు. సింహేలని, జమీన్‌రైతువల్ల కాదు.

పదవులకు సంబంధించి నాకొక గుడ్డి నమ్మకం. కానిదానంలో తపన పడ్డా తప్పదలుచుకున్నా దొంగలకే వీరులూగా తపస్సుచేసినా రాదు; కాలం అనుకూలించినపుడు అనుకోకుండానే వస్తుంటూ వెతుక్కుంటూ. [illegible]

ఉగాది శుభాకాంక్షలతో

M మహేష్ కోచింగ్ సెంటర్

పాత ఎంప్లాయిమెంట్ ఆఫీసు బిల్డింగ్
3/16 పాత పోష్టాఫీసు రోడ్ అనిలాపాలు ప్రక్కన
నెల్లూరు-524 001 ఫోన్ : 2021 పి. పి.

అతితక్కువ ఖర్చులో మా వద్ద శిక్షణ పొంది మే 1988 లో ఎంట్రన్సు EAMCET పరీక్ష వ్రాసి డాక్టరు లేక ఇంజనీరు కావచ్చు. వెంటనే రు. 200/- స్వయంగాగాని యం. ఓ. లేక డి. డి ద్వారా చెల్లించి సీటు రిజర్వు చేసుకోండి

ఇంజనీరింగ్ ఎంట్రన్సు విద్యార్థులకు 5-4-88 తేదినుండి, మెడికల్ ఎంట్రన్సు విద్యార్థులకు 8-4-88 తేదినుండి క్లాసులు ప్రారంభమగును

విద్యార్థినీ విద్యార్థులకు హాస్టల్ వసతి కలదు.

పోస్టల్ కోచింగ్ కావలసినవారు రు. 600/- యం ఓ లేక డి డి పంపి వివరములు పొందవచ్చును

శ్రీమతి వి. లావణ్య,
ప్రెసిడెంట్

> **విభవ పంచాంగం**
> (8వ పేజీ తరువాత)

[illegible] ప్రమాదములు కల్గును. [illegible] (గ్రీష్మఋతు [illegible]) ఆంధ్రలో [illegible] వర్షం కురుసు.

దేశారిష్ట యోగములు

ఈ సంవత్సరము [illegible] కాశ్మీర్, ఒరిస్సా, కేరళ, గుజరాత్‌రాష్ట్రము లందు మార్పు [illegible]. ఆంధ్రప్రదేశ్ [illegible] రాజకీయ సంక్షోభము కల్గును. కుంభరాశియందు [illegible] బెంగాల్, బీహార్, ఒరిస్సా, గుజరాత్ లందు భూకంపనములు, వరదలు, వాహన ప్రమాదములు కలుగ వచ్చును. ★

> **కొత్త సర్పంచ్ లు**
> (8వ పేజీ తరువాత)

మేదు: కొండూరు వెంకట సుబ్బారెడ్డి; వాకాడు: వాటంబేడు పిచ్చిరెడ్డి; ఎరగాటి పాళెం: [illegible] శ్రీనివాసులురెడ్డి; [illegible] కొత్తపాళెం: [illegible] సురేంద్రరెడ్డి; [illegible] దానిరెడ్డి [illegible].

నాయుడుపేట మండలం

అన్నమేడు : అన్నమేటి శంకరయ్య; [illegible] పెరిమిడి: [illegible] రాజశ్యామలమ్మ; [illegible] : ఓకేపల్లి వెంకటసుబ్బయ్య; [illegible] : [illegible] వెంకటసుబ్బారెడ్డి; [illegible] : [illegible] మునిరాజారెడ్డి; [illegible] : [illegible] కృష్ణయ్య; [illegible] : [illegible] కృష్ణయ్య; [illegible] : గండవరం శ్రీనివాసులురెడ్డి; [illegible] : కె. జాలయ్య; కాపులూరు : ఎ. రమణయ్య; మర్లపల్లి టి. శ్రీనివాసులు రెడ్డి; మేనకూరు : కట్టా సుధాకర్ రెడ్డి; నాయుడుపేట : టి. మునిరత్నం; పండూరు : [illegible] రఘురామిరెడ్డి; పుదూరు: [illegible] రెడ్డి; పూడేరు [illegible] : ఎ. రఘురామయ్య; తిమ్మాజకండ్రిగ : ఎల్. మనోహరం; [illegible] : కమలం సుధాకర్.

తడ మండలం

అండగుండాల: గుత్తి [illegible]; భీములవారిపాళెం: కోడి గోవిందరాజులు; చేనిగుంట: పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డి; గొల్లగుంట: [illegible] కృష్ణయ్య; ఇరకం: ఎం. ముద్దుకృష్ణ ముదలి; కాదలూరు: కాపులూరు పట్టాభిరామిరెడ్డి; కారికాడు: వి. కృష్ణయ్య; కారూరు: కె. కృష్ణారెడ్డి; కొండూరు: టి. [illegible]; మాంబట్టు: చిల్లకూరు [illegible]; పెరియవట్టు: [illegible] రమణయ్య; పూడి: కావలి సుందరం; రామాపురం: టి. రంగారెడ్డి; తడ: కె. మల్లిరెడ్డి; తడఖండ్రిగ: తోడిలింగాలపాడు వేణుగోపాల్; వాటంబేడు: బి చిన్నరాజు; వెండ్లూరుపాడు: ఓ. దమేంద్రరెడ్డి; వేనాడు: నల్లారి అశోకమదలి.

(కొంత మరువారం)

మార్చి తిథులు

19 శని	విదియ	రా.	3.36	గం.వ.
20 ఆది	తదియ	రా.	2.16	,,
21 సోమ	చతుర్థి	రా.	12.30	,,
22 మంగ	పంచమి	రా.	12.06	,,
23 బుధ	షష్ఠి	రా.	11.57	,,
24 గురు	సప్తమి	రా.	12.44	,,
25 శుక్ర	అష్టమి	రా.	1.00	,,

—[illegible] శ్రీనివాసులు ఎం. వి.

Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press Nellore-524001